# 'రైతుబంధు'పై ఫిర్యాదు అవివేకం

## 'రైతుబంధు' అత్యుత్తమ సంక్షేమ పథకం

### రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల



మాట్లాడుతున్న కొండబాల కోటేశ్వరరావు

చింతకాని, అక్టోబర్ 26 : దేశంలో రైతును రాజును చేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ మాత్రమేనని, రైతుబంధు పథకం ప్రపంచంలోనే అత్యుత్తమ సంక్షేమ పథకమని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతుబంధు పథకం ఆపమని కాంగ్రెస్ నాయకులు ఎలక్షన్ కమిషన్‌ను కోరడం హేయమైన చర్య అని అన్నారు. రానున్న రోజుల్లో ఆసరా, రైతుభీమా, ఉచితవిద్యుత్, దళితబంధు తదితర సంక్షేమ పథకాలు ఆపమని కాంగ్రెస్ నాయకులు కోరినా ఆశ్చర్యం లేదని ఎద్దేవా చేశారు. వ్యవసాయాన్ని పండుగ చేసిన ఏకైక సీఎం కేసీఆర్ మాత్రమేనని, గడచిన తొమ్మిదేళ్లలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రతిపక్షాలు సైతం ముక్కున వేలు వేసుకోనే విధంగా రైతు సంక్షేమ పథకాలు అమలు చేయడం కేవలం కేసీఆర్‌కు మాత్రమే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యులు, గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతుబంధు సమితి సభ్యులు, ముఖ్య కార్యకర్తలు, బూత్‌కమిటీ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

ఎర్రుపాలెం, అక్టోబర్26: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గ ఎమ్మెల్యేగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు గెలుపు ఖాయమని ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. రేమిడిచర్ల గ్రామంలో బుధవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ నుంచి 10 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి గులాబి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు దేవరకొండ శిరీష, శీలం కవిత,సాంబశివరావు, రామకోటేశ్వరరావు, మొగిలి అప్పారావు, బాలరాఘవరెడ్డి, పురుషోత్తంరాజు, అప్పమ్మ, మూల్పూరి శ్రీనివాసరావు, పవన్, చిట్టిబాబు, పుల్లారావు, ప్రవీణ్, ప్రకాశ్, నాగమల్లేశ్వరరావు, స్టాలిన్, కిశోర్‌బాబు, మురళీ, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

ఎర్రుపాలెం, అక్టోబర్26: పెద్దగోపవరం, రాజులదేవరపాడు, లక్ష్మీపురం, భీమవరం గ్రామాల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ నాయకులు గురువారం విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రతిఒక్కరూ కారుగుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో లింగాల కమల్‌రాజును గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు దేవరకొండ శిరీష, శీలం కవిత, చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, అప్పారావు, రామకోటయ్య, చిట్టిబాబు, బాలరాఘవరెడ్డి, సాంబశివరావు, కిశోర్‌బాబు, కృష్ణారావు, నాని, చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్, పోలురాజు, కాటంరాజు, శీలం రాధమ్మ, శేషిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





ముదిగొండ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు, ఎర్రుపాలెం : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

- **రేపు కరెంటు, పింఛన్, కల్యాణలక్ష్మి కూడా ఆపమంటారేమో..**
- **ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై మండిపడ్డ లింగాల**

ముదిగొండ, అక్టోబర్ 26 : రైతు బంధును ఆపడమంటే వ్యవసాయాన్ని ఆపడమేనని జిల్లా పరిషత్ చైర్మన్, మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ అన్నారు. రైతు బంధు నిలుపుచేయాలని కాంగ్రెస్ నాయకుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఎన్నికల సంఘానికి లేఖ రాయడంపై నిరసన వ్యక్తం చేశారు. తొలుత బీఆర్ఎస్ నాయకులు ముదిగొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉత్తమ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రైతుకు అత్యంత ముఖ్యమైన పెట్టుబడి సాయాన్ని ఆపమనడం హేయమైన చర్య అన్నారు. నవంబర్‌లో రైతులకు పెట్టుబడి సాయం అందాల్సిన నేపథ్యంలో ఉత్తమ్ లేఖ రాయడం రైతుల పట్ల వారికున్న చిత్తశుద్ధి ఏమిటో తెలియజేస్తుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ మాటలు నమ్మడం లేదని, ఆరు గ్యారంటీల పై ప్రచారం చేస్తున్నా ప్రజలు అవి ఆరు అబద్ధాలు అనుకుంటున్నారని విమర్శించారు. ఓ వైపు పథకాలు ఆపు చేయాలని పిర్యాదు చేస్తూ ప్రభుత్వం పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని వీరికి ప్రజలే తగిన బుద్ధి చెపుతారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సామినేని హరిప్రసాద్, వాచేపల్లి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, పోట్ల ప్రసాద్, మందరపు ఎర్ర వెంకన్న, మీగడ శ్రీనివాస్ యాదవ్, కోటి అనంతరాములు, తోట ధర్మారావు, పచ్చ సీతారామయ్య, నాగబాబు, శ్రీనివాస్ రెడ్డి, నానబాల కిరణ్, నాగార్జున, సాయి, వెంకటేశ్, నీరుకొండ సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

ఎర్రుపాలెం, చింతకాని, మధిర టౌన్, అక్టోబర్ 26: రైతుబంధు పథకాన్ని నిలుపుదల చేయాలంటూ కాంగ్రెస్ నాయకుడు ఉత్తమకుమార్‌రెడ్డి ఎన్నికల కమిషన్‌కు లేఖ రాయడాన్ని నిరసిస్తూ ఎర్రుపాలెం, చింతకాని, మధిర టౌన్ తదితర మండలాల్లో రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున నిరసన తెలిపారు. పలుచోట్ల ఉత్తమకుమార్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పీటీసీ శీలం కవిత, రామకోటయ్య, బాలరాఘువరెడ్డి, చిట్టిబాబు, సాంబశివరావు, అప్పారావు, కిషోర్‌బాబు, భాస్కర్, శిరీష, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతకానిలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పెంట్యాల పుల్లయ్య, గురజాల హనుమంతరావు, మంకెన రమేశ్, కోపూరి పూర్ణయ్య, బొగ్గారపు రాంబాబు, గడ్డం శ్రీనివాసరావు, బొడ్డు వెంకట్రామారావు, బండి రామారావు, తుడుం రాజేశ్, చాట్ల సురేశ్, వంకాయలపాటి వెంకటలచ్చయ్య, పఠాన్ షబ్బీర్‌ఖాన్, కొండలు, రత్నాకర్, ప్రసాద్, పిన్నెల్లి శ్రీను, పాపినేని రంగారావు, ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

మధిరటౌన్‌లో జరిగిన కార్యక్రమంలో నాయకులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతుల వెంకటేశ్వరరావు, చిత్తారు నాగేశ్వరరావు, అరిగె శ్రీనివాసరావు, బిక్కి ప్రసాద్, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, వై.వీ.అప్పారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



చింతకాని : దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

## ఎంపీపీఎస్ బాలికల పాఠశాలలో అల్పాహారం

మధిర, అక్టోబర్26: ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన బ్రేక్‌ఫాస్ట్(అల్పాహారం) పథకాన్ని కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీపీఎస్ బాలికలు మధిర, మండలంలోని పాఠశాలల్లో అమలు పరిచారు. దీనిలో భాగంగా గురువారం విద్యార్థులకు అల్పాహారంగా ఇడ్లీ, చట్నీని పాఠశాలల్లో ఎంఈవో వై.ప్రభాకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హైమావతి, రాజ్యలక్ష్మి, అఫ్రత్, శోభారాణి, రామకృష్ణ, ఆంజనేయులు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



ఎర్రుపాలెం : అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న హెచ్ఎం రంగారెడ్డి



మధిర : విద్యార్థులతో అల్పాహారం తింటున్న ఎంఈవో

ఎర్రుపాలెం, అక్టోబర్26: బనిగండ్లపాడు బీసీకాలనీలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఇడ్లీ సాంబారు, ఉప్మా చెట్నీలతో కూడిన అల్పాహారాన్ని గురువారం అందజేశారు. ఎస్ఆర్ఆర్ఎంజీ హెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు చల్లా రంగారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎం జంగా గురునాథరెడ్డి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల నివాళి

ఎర్రుపాలెం, అక్టోబర్ 26: మండల పరిధిలోని మీనవోలు, పెగళ్లపాడు గ్రామాల్లో మృతిచెందిన వారి కుటుంబసభ్యులను బీఆర్ఎస్ నాయకులు గురువారం పరామర్శించి మృతుల చిత్రపటాల వద్ద నివాళి అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో మధిర ఏఎంసీ మాజీచైర్మన్ చావా రామకృష్ణ, ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, ఇనగాలి సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి మదన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మొగిలి అప్పారావు, ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్‌బాబు, గ్రామశాఖ వెంకటరత్నం, మహిళా మండలి అధ్యక్షురాలు పులి శిరీష, నాగయ్య, అరిగె శ్రీనివాసరావు, సగ్గుర్తి ప్రభాకర్‌రావు, నరేష్, చావల యేసయ్య, దేవరకొండ చిరంజీవి, శ్రీనివాసరావు, సగ్గుర్తి బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.



సగ్గుర్తి కోటమ్మ మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## 30, 31 తేదీల్లో విశ్రాంత ఉద్యోగులకు పోటీలు

సత్తుపల్లి, అక్టోబర్ 26 : సత్తుపల్లిలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో సంఘ సభ్యులకు ఈ నెల 30, 31 తేదీల్లో వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్ గురువారం తెలిపారు. పాటలు, ఏకపాత్రాభినయం, కవితలు, చదరంగం, క్యారమ్స్, స్లోవాకింగ్, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించి విజేతలను ఖమ్మంలో నవంబర్‌లో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని, ఆసక్తి కలిగిన వారు పాల్గొనాలని కోరారు.

## ఘనంగా చండీహోమం

సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 26 : పట్టణంలోని శ్రీవిశ్వజ్ఞాన పీఠంలో శ్రీదేవిశరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం చండీహోమం నిర్వహించారు. శ్రీలలితా అమ్మవారి నామస్మరణలు మార్మోగాయి. పీఠాధిపతి రవిశాస్త్రి ఆధ్వర్యంలో రుత్వికుల సమక్షంలో హోమక్రతువు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి చేసి స్ఫటిక లింగానికి అన్నాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, అశ్వారావుపేట సీఐ కరుణాకర్, ట్రస్టు చైర్మన్ గణేష్‌రెడ్డి, విజిలెన్స్ అధికారి విశ్వనాథరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.